keratam.in www.digital.keratam.in

# కెరటం

శనివారం, 22 ఏప్రిల్ 2023 పేజీలు 08

## రంజాన్ ఈద్ నమాజ్‌కు సర్వం సిద్ధం

జిల్లా వ్యాప్తంగా సుందరంగా ముస్తాబైన మసీదులు..

3

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)** ముస్లింలు అత్యంత పవిత్ర పండుగ రంజాన్ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రేగా కాంతారావు రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజులపాటు అత్యంత కఠినమైన నియమాలతో నిత్యం దేవుడిని స్మరిస్తూ నిర్వహించుకునే అతి గొప్ప పండుగ రంజాన్ పండుగ అన్నారు, సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు, పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో ప్రతి ఏటా రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు, సేవా దృక్పథంతో సోదర భావాలు మతసామరస్యాన్ని చాటి చెప్పే ఈ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బరాబర్ నేనే

### ఇక్కడ పోటీ చేసే అర్హత నాకు మాత్రమే ఉంది

# పోటీలో ఉంటా..

### ఏ సమీకరణాలు జరిగినా కాంగ్రెస్ టికెట్ నాదే

- గెలవబోతున్నా.. అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నా..
- ఇక్కడ పోటీ చేసే అర్హత నాకు మాత్రమే ఉంది
- ఒక్క అవకాశం ఇస్తే.. అభివృద్ధి ఏంటో చూపిస్తా..
- నా సొంత డబ్బులు ఖర్చుపెట్టే రాజకీయాలు చేస్తున్నా..
- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఆలోచన ఉంది
- అవినీతి అధికారులకు చరమగీతం పాడుతాం..
- అవకాశం వస్తే.. చందాలు దందాలు.. టోల్‌గేట్లు లేకుండా చేస్తా..
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- విలేకరుల ఆత్మీయ సమ్మేళనంలో గళం విప్పిన ఎడవల్లి





**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

**" ఈ సారి జరిగే ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బరాబర్ పోటీలో ఉంటా.. పార్టీలో ఏ సమీకరణాలు జరిగినా.. కొత్త వారు వచ్చి టికెట్ నాదే అని చెప్పకుని తిరిగేవారున్నా.. ఇతర పార్టీ నుంచి వచ్చినా కచ్చితంగా కాంగ్రెస్ టికెట్ నాదే.. కాంగ్రెస్‌కు కొంచుకోట అయిన కొత్తగూడెంలో గెలవబోతున్నా.. అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నా.. ఒక్క అవకాశం ఇస్తే.. అభివృద్ధి ఏంటో చూపిస్తా.. నా సొంత డబ్బులు ఖర్చుపెట్టే రాజకీయాలు చేస్తున్నా.. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఆలోచన ఉంది. అవినీతి అధికారులకు చరమగీతం పాడుతాం..అవకాశం వస్తే.. చందాలు దందాలు.. టోల్‌గేట్లు లేకుండా చేస్తా.." అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో సూర్య ప్యాలస్ హోటల్ నందు విలేకరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.**

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని పార్టీని ముందుకు తీసుకొని వెళ్ళానని, కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం కష్టపడి పనిచేస్తున్నానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని తెలిపారు. ఏఐసిసి, పిసిసి అదేశనుసరం ప్రతి కార్యక్రమం తుచ తప్పకుండా చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్నానని, కొత్తగూడెం నియోజకవర్గం నా అడ్డ, కాంగ్రెస్ పార్టీ నుండి తానే పోటీ చేస్తానని, అధిష్టానం తనను ఆదరిస్తుందన్నారు. ఇక్కడ పోటీ చేసే అర్హత నాకు మాత్రమే ఉందని, స్థానికేతరులకు అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. పార్టీ కోసం అనునిత్యం కష్టపడి పని చేస్తున్నది తామని, కార్యకర్తల, నాయకుల మనోధైర్యం దెబ్బతీయడం కోసం నియోజకవర్గం కానీ వారు, సంబంధం లేని వారు వారి ఇష్టానుసారంగా నెలకు. రెండు నెలలకు చుట్టపు చూపుగా వచ్చి టికెట్ నాది, ఇంకొకరు వచ్చి టికెట్ నాది అని ఎవరు పడితే వారు వచ్చి స్టేట్మెంట్స్ ఇస్తే ఇక్కడ పార్టీ కోసం కష్టపడి పని చేసే వాళ్ళం పిచ్చి వళ్ళమా అని ప్రశ్నించారు. నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని, ఎవరు పడితే వారు వస్త అంటే తమ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, పార్టీ కోసం మీము నియోజకవర్గంలో ప్రతి గ్రామము, పట్టణం తిరుగుతూ పార్టీ అబివృద్ధికి బాటలు వేసింది తామని, సభ్యత్వ నమోదులో 45వేల సభ్యత్వాలు, 10లక్షల రూపాయలు కట్టిన ఘనత మాదేనన్నారు. నియోజకవర్గం బిసిలకు రిజర్వేషన్, మా కాంగ్రెస్ పార్టీ అన్నీ ఇక్వేషన్స్ చూసి తనను ఆదరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా ఎడవల్లి కృష్ణ చేసిన ఈ వ్యాఖ్యలతో కొత్తగూడెం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. సొంత పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించడం.. కచ్చితంగా తానే పోటీలో ఉంటానని ప్రకటించడం పట్ల పలువురు చర్చించుకుంటున్నారు.

# నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డవారికి అధిష్టానం ఆదరిస్తుంది
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ



**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డవారికి అధిష్టానం ఆదరిస్తుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో సూర్య ప్యాలస్ హోటల్ నందు విలేకరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్త్రలో ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నాడు ఖమ్మం జిల్లాలో జరుగనున్న నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని, నియోజకవర్గ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నిరుద్యోగయువతకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. ఉద్యోగం లేక నిరుద్యోగులు ఏదుర్కొంటున్న బాధలు పోవాలంటే ఇప్పుడు ఉన్న అధికార పార్టీ బీ.అర్.యస్ నిరుద్యోగులను ఎంత దుర్మార్గంగా ఇబ్బంది పెడుతుంది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఏమి చేస్తుంది అనే అంశాలపై రేవంత్ రెడ్డి వివరిస్తారని కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ఖమ్మం జిల్లా నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఈ రోజు ఏడవల్లి కృష్ణ పెళ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.



ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, మాజీ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ సీనియర్ మున్సిపల్ కౌన్సిలర్ గిన్నారపు నాగేందర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటీ జగన్ మోహన్ రావు, పైడిపల్లి మనోహర్, బద్దీ కిషోర్, సుబ్బా రెడ్డి, కొండ వెంకన్న గౌడ్, కలిపాక సత్యనారాయణ, మైనార్టీ నాయకులు అక్బర్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సారంగాఫణి, బత్తుల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్ నాయకులు అరకల కర్ణకర్, మట్టపర్తి వెంకటేశ్వర్లు, రేవు దామోదర్, పుల్లురి కుమార్, గడ్డిగుట్ట నరేష్, శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీనివాస్, పక్రోద్దిన్, ఫైజుద్దిన్, మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల నిరసన దీక్ష జయప్రదం చేయాలి

- లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చలగాటం
- కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య



**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఈ నెల ఏప్రిల్ 24వ తారీకు నాడు ఖమ్మంలో తల పెట్టిన నిరుద్యోగ నిరసన దీక్షకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగులు వేలాది సంఖ్యలో తరలిరావాలని, నిరుద్యోగుల కోసం పోరాడుతున్నది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నేతృత్వంలో ఖమ్మంలో జరిగే దీక్షకు భారీ సంఖ్యలో తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచన చేయాల్సిన రోజు అని, నీళ్లు నిధులు నియామకాలను పావుగా వాడుకుని అధికారం చేజిక్కుచున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల్లో తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించారు. నీళ్లు లేక అనేక తండాలు, గ్రామ పంచాయతీలు, పల్లెలు గొంతెండు తున్నాయని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చారని, లేకలేక ఇచ్చిన గ్రూప్ - 1 నోటిఫికేషన్‌లో సైతం లీకేజీ పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేస్తూనే ఉందని, వారికి అండగా నిలిచేందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిరుద్యోగుల తరపున కొట్లడుతున్నారని, ఈ నెల 24(సోమవారము) జరిగే దీక్షకి అందరూ బారి సంఖ్యలో పాల్గొని ఈ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య కోరారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**



జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆయన చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఈ పవిత్ర మాసంలో ఉపవాసదీక్షలు,ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేపడతారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన చైర్ పర్సన్ దంపతులు

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం మున్సిపల్ ముస్లిం సోదర సోదరీమణులకు ప్రజా ప్రతినిధులకు నాయ కులకు సింగరేణి అధికారులకు కార్మికు లకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇస్లాం శాంతి ప్రేమ, దయ బోధిస్తుందని, మహమ్మద్ ప్రవక్త బోధనలు నాడు నేడు ఎల్లప్పుడూ ప్రపంచ మానవాళికి అవసరమై ఉన్నాయని, ముస్లిం భద్రత సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షాదీ ముబారక్ లాంటి అనేక పథకాలు చేపడుతుందని, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నమాజ్ కొరకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మున్సిపల్ నిధుల నుండి కొత్తగూడెం బోడగుట్ట రామవరం ఈద్గాలను శుభ్రపరచి రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క సోదరులు రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్క కుటుంబానికి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**



భద్రాది కొత్తగూడెం జిల్లా ముస్లిం సోదరులు, సోదరీమణులకు జిల్లా ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు, సంచార ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆయన చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఈ పవిత్ర మాసంలో ఉపవా సదీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేపడతారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షిం చారు. ముస్లిం సోదర సోదరీమణులంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని తెలిపారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, వారి సంక్షేమానికి ప్రతి ఏటా భారీగా నిధులు కేటాయించి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదని చెప్పారు.

# రంజాన్ ఈద్ నమాజ్‌కు
# సర్వం సిద్ధం



శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)

రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం ఈద్గలో రంజాన్ పండుగ నమాజ్ నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అహలే సున్నత్ జమాత్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఈద్గ, ఖబ్రిస్తాన్ మేనేజింగ్ కమిటీ భాధ్యులు యం.ఏ.రజాక్ తెలిపారు. కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో, పండుగ ఏ రోజు జరిగిన సరే ముస్లిం ప్రజనికానికి ఈద్గలో నమాజ్ కోసం ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రజాక్ తెలిపారు. కొత్తగూడెం ఈద్గలో ఉదయం 8:30 నిమిషాలకు నమాజ్ ప్రారంభం అవుతుందని, మహ్మద్ రఫీఉద్దీన్ ఇమామ్‌గా వ్యవహరిస్తారని కమిటీ భాధ్యులు తెలిపారు.

ఈ సమావేశంలో అహలే సున్నత్ జమాత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఉర్దూ ఘర్ ఛైర్మన్ యస్కే. అన్వర్ పాష, అహలే సున్నత్ జమాత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కొత్తగూడెం మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ యాఖుబ్, అహలే సున్నత్ జమాత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాఖుబ్ ఖాద్రి, అహలే సున్నత్ జమాత్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ గౌస్ మోయినుద్దీన్, అహలే సున్నత్ జమాత్ సెక్రటరీ జనరల్ మహ్మద్ అలీమ్ ఉద్దీన్, అద్వకేట్ మహ్మద్ సాదిక్ పాషా, అమీర్ ఖాద్రి, హుస్సేన్ ఖాన్, సయ్యద్ యఖుబ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.






### ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను
## సంతోషంగా జరుపుకోవాలి

- పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలి
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు



శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)

ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం ముస్లిం సోదర సోదరీమ ణులకు కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదర సోదరీమ ణులంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుక లను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచ రించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మి కతను పెంపొందిస్తాయని తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తుచేశారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యు న్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేసిందని, వారి సంక్షేమానికి పార్టీ కట్టుబడి పనిచేస్తుందని, భారీగా నిధులు కేటాయించి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిం దని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు పేర్కొన్నారు.



### ఉత్సాహంగా ముగిసిన
## ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన చైర్‌పర్సన్**



శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం వేదికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆరు మండలాలు తలపడగా రామవరం సాధన గ్రౌండ్ నందు ముగింపు వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ మోరే రూప విచ్చేసి రన్నర్స్ కప్ పదివేల రూపాయలు క్యాష్ మనీ తమ చేతుల మీదుగా అందజేశారు. విన్నర్స్‌కి మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి విన్నర్స్ కప్, 15 వేల రూపాయల క్యాష్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహాయ కార్య దర్శి ముత్యాల రాజేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవ రపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనాథరాజు వెంకటపతిరాజు, టౌన్ అధ్యక్షులు అడిచర్ల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, మండల కోశాధికారి సుశీల్ జిల్లా మాజీ కోశాధికారి వనచర్ల రామకృష్ణ రావు, మండల లీడర్స్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఉచితంగా అన్నదాతకు అందుబాటులో 'న్యాయం'

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు గ్రామాలలోని రైతులకు వ్యవసాయ సలహాలు, న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించడం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భద్రాది కొత్తగూడెం ఆధ్వర్యంలో రైతు వేదిక, లోతువాగు గ్రామం, లక్ష్మీదేవి పల్లి మండలంలో శుక్రవారం వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం (అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్)ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ప్రారంభించారు. పంట సాగు నుంచి దిగుబడి వచ్చాక మార్కెట్లో సరైన మద్దతు ధర లభించక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించే విషయంలో అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించడమే వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం ముఖ్య ఉద్దేశమని న్యాయమూర్తి తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొట్ట మొదటిసారిగా రైతు వేదిక లోతువాగు గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందని మరో వారం రోజులలో భద్రాచలం, మణుగూరు,ఇల్లందు లలో ఈ వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలను




ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. విత్తన చట్టం ప్రకారం సర్టిఫికెట్ పొందిన కంపెనీ నుండి విత్తనాలను సేకరించాలని, రైతులు విత్తనాలను కొనుగోలు చేసినప్పుడు రసీదును తమ దగ్గర పెట్టుకోవాలని తెలిపారు.గ్రామాలలోని రైతులకు వ్యవసాయ సలహాలు, న్యాయ సహాయం ను ఉచితంగా అందించడం కోసం పారాలీగల్ వాలంటరీ అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు



గాను న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దిశ స్కీమ్ లో భాగంగా రైతులకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.దీప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. అభిమన్యుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జె.మరియన్న, చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, లోతు వాగు సర్పంచ్ ప్రశాంత్, లక్ష్మీదేవి పల్లి ఎస్సై ప్రవీణ్, ప్రశాంతినగర్ సర్పంచ్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కౌన్సిల్ జి. నాగ స్రవంతి, జనరల్ సెక్రెటరీ కాసాని రమేష్,ఆర్. రామారావు,సాహు సంతోష్, పిట్టల రామారావు, సీనియర్ న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ మెండు రాజమల్లు, లక్మిదేవిపల్లి మండల వ్యవసాయ అధికారి రాకేష్, లోతు వాగు వ్యవసాయ విస్తరణ అధికారి లతా, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం జర్నలిస్ట్‌లకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెంలోని ముస్లిం జర్నలిస్ట్ సోదరులకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు రంజాన్ తోఫాను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తున్న జర్నలిస్ట్‌లకు ఎంత చేసిన తక్కువే అన్న ఆయన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం జర్నలిస్ట్ సోదరులకు తన వంతుగా రంజాన్ తోఫా అందిస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ సోదరులందరికి తన వంతుగా అండగా ఉంటానని తెలిపారు. కులమతాలకు అతీతంగా దేశంలోని ప్రజలు ఒకరి పండుగకు మరొకరు సోదరభావంతో సహకరించుకోవలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్న విషయాన్నీ గుర్తు చేశారు. ప్రస్తుతం అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నాయని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని, అప్పుడు మళ్ళీ మైనారిటీల కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యండి కరీంపాషా, ఓబిసి కొత్తగూడెం మండల అధ్యక్షులు జయప్రకాష్, జర్నలిస్ట్ మిత్రులు మహ్మద్ షఫీ, ప్రైమ్9 కలిమ్, ఎంఎ మాజీద్, అక్షరం ఫయీమ్, అఫ్జల్ పఠాన్, అన్వర్ అలీ, జలీల్, సూర్య పాషా, షైక్ షఫీ పాల్గొన్నారు.



# నిరుపేద ముస్లిం కుటుంబాల్లో రంజాన్ కాంతులు

- బీఎస్పీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల కిట్స్ పంపిణీ
- కిట్స్ అందజేసిన బిఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్

**శామ్, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

ఇల్లందులోని 100 నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువుల కిట్‌లను బహుజన్ సమాజ్ పార్టీ



ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ రంజాన్ పండుగ నిరుపేదలు సమాజంలో సంతోషంగా జరపడానికి ఇస్లాంలో జకాత్ మెయిన్ స్తూపం ఎవరి దగ్గర అయితే ఏడున్నర తులాల బంగారం, 52 1/2 తులాల వెండి సంవత్సరం వరకు నిల్వ ఉంటుందో లేక డబ్బుల రూపంలో బ్యాంకులో సంవత్సరం వరకు ఉంటుందో వారు తప్పనిసరి 100కి రెండున్నర రూపాయల చొప్పున జకాత్ ముస్లింలకు ఇవ్వాల్సిందిగా ఇస్లాం బోధిస్తుందని గుర్తు చేశారు. రంజాన్ మాసంలో ఒక్క రూపాయి అల్లా కొరకు దానం చేస్తారో అల్లా తల ఒక రూపాయికి బదులుగా 70 రూపాయల పుణ్యం కల్పిస్తాడని ఇస్లాం బోధిస్తుందని తెలిపారు. ఈ రంజాన్ మాసం హిందూ ముస్లిం భాయి భాయి మరియు ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో కలిగి ఉంటారన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు హిందూ ముస్లింలు విభజించి వాళ్ల స్వలాభం కోసం పబ్బం గడుపుకుంటున్నాయన్నారు. కుల మత ప్రాంతీయ భేదాలు లేకుండా సోదర భావంతో ఉండాలన్నదే ఈ రంజాన్ మాసం ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ పెద్దలు మహమ్మద్ ఇబ్రహీం ఇమామ్ ఖతీబ్, మౌలానా మహమ్మద్ ఇనయతుల్ల రషీది, బాబా, బీఎస్పీ జిల్లా నాయకులు లేతాకుల కాంతారావు, రాయల శ్రీనివాస్, పప్పుల గోపీనాథ్, నియోజకవర్గ, మండల నాయకులు అజ్మీర వెంకన్న, శ్రీరాములు, చిలుమల శ్రీనివాస్, మానుకొండ ఆనందరావు, మహిళలు పాల్గొన్నారు.



